بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 10.04.2015 (Telugu)**

**సదా అల్లాహ్ భయము కలిగివుండవలెను. అతని దయను పొందుటకు కృషి చేయవలెను. అతని శుభములను కోరవలెను. అల్లాహ్‌తో నిజమైన సంబంధము కలిగించుకొనుటకు ప్రయత్నించవలెను. తన అల్ప ప్రయత్నములు, ఒకటి రెండు దుఆల ఆమోదము లేదా పలు సత్య స్వప్నములు చూచి గర్వపడకూడదు.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 10.04.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అధ్యాయము అల్‌ముమినూన్ 2,3 సూక్తులను పఠించిరి.

قَدۡ اَفۡلَحَ الۡمُؤۡمِنُوۡنَ ۙ الَّذِيۡنَ هُمۡ فِيۡ صَلَاتِهِمۡ خٰشِعُوۡنَ ۙ

అనువాదము: నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. తన ప్రార్థన (నమాజ్) లో వినయ విధేయతలు తెలుపువారు.

ఈ సూక్తులలోని మొదటి సూక్తి قَدۡ اَفۡلَحَ الۡمُؤۡمِنُوۡنَ ۙ అల్లాహ్ విశ్వాసులకు సఫలమగు నిశ్చయ శుభవార్త అందించెను. కాని ఎటువంటి విశ్వాసులు. వీరి అనేక నిబంధనలు తదుపరి సూక్తులలో ప్రస్తావించబడినవి. ఈ నిబంధనలతో జీవితమును గడిపేవారే సఫలమగుదురు. ఒక విశ్వాసికి వుండవలసిన నిబంధనలు, లక్షణములలో మొదటి విశిష్టత లేదా స్థితి ఏమనగా فِيۡ صَلَاتِهِمۡ خٰشِعُوۡنَ ۙ తమ నమాజులలో దైవభీతి కలిగి వుందురు. సాధారణముగా ఖాషి అనగా నమాజులలో దైవభీతి గలవారని అర్థము చెప్పబడును. కాని దీనికి మరి కొన్ని అర్థములు కూడ గలవు. అన్ని అర్థములు పూర్తి కానంత వరకు ఒక నిజమైన విశ్వాసి ప్రమాణము ఏర్పడదు. నిఘంటువుల ప్రకారము ఈ అర్థములు గలవు. అతి వినమ్రత కలిగి వుండుట, ఖాషి అనగా తనను తాను ఎంతో హీనముగా భావించుట, తన మనసును అంతము చేయుట, విధేయత వహించుట, తనను తాను హీనునిగా భావించుటకు కృషి చేయుట, చూపులు క్రింద వుంచుట, ధ్వనిని తక్కువ, నెమ్మదిగా చేయుట.

ఈ ఒక్క పదములో ఒక నిజమైన విశ్వాసి నమాజ్, ఆరాధనను ఎంత చక్కగా వర్ణించబడెనో చూడగలరు. ఏ మానవుడు అల్లాహ్ సన్నిధిలో తన ఆరాధనల ఈ ప్రమాణమును పొందుటకు మోకరిల్లునో, తన విధేయతను గొప్ప స్థాయికి చేర్చునో, అల్లాహ్ ప్రీతి పొందుటకు తన మనసును అంతము చేయునో, ప్రస్తావించబడిన ఇతర విశిష్టతలను అలవర్చుకొనునో అతడు అల్లాహ్ సామీప్యమును పొందడంతో పాటు అల్లాహ్ హక్కును చెల్లించుచు, మానవుల హక్కును కూడ అల్లాహ్ ఆదేశానుసారము చెల్లించాలని దృష్టి సారించును. తద్వారా అతని ఈ నమాజులు ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించును. అనంతరం అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం (ఈ క్రింది పద్యము)

بدتر بنو ہر ایک سے اپنے خیال میں شاید اِس سے داخل ہو دارالوصال میں

(తన దృష్టిలో అందరి కంటే హీనులుగా భావించుము. బహుశా ఇటులనే దైవసన్నిధిలో ప్రవేశించవచ్చును.)

దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించును, దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించుచు తన గర్వము, అహంకార సంకెళ్ల నుండి స్వాతంత్ర్యమునకు కృషి చేయుచు తన ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించుకొనును లేదా పరిష్కంరించుకొనుటకు ప్రయత్నించును. సిగ్గుతో తన చూపులను నేలపై వుంచుకొంటూ నమాజ్ స్థితిలోనే

కాదు తమ దైనందిన జీవితములో కూడ దీనిని ఆచరించుచు సమాజపు అనన్య దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించును. తన ధ్వనిని అదుపులో వుంచుకొనువాడు ఆరాధన గురించి దీని భావము పొందువాడు దైనందిన కార్యములలో కూడ అరవడం, జగడముల నుండి దూరముండును లేదా దూరముండుటకు కృషి చేయును. ఈ విధముగా దైనందిన కార్యములతో ముడిపడివున్న దుష్టత్వములను ఒక విశ్వాసి తన నమాజులు ఆరాధనల వలన అంతము చేయును.

ఇట్టి నమాజులు, ఇట్టి ప్రభావమును తనపై ఏర్పాటు చేసుకొనువారు సఫలమైరి. ఒక అనువాదము సఫలమగువారని చేయబడెను. సూక్తి అనువాదములో సఫలమగువారని నేను అనువాదము చేసితిని. ఏ విధముగా సఫలము పొందిరో అను కోణములో ఎంతో విశాలత గలదు. సౌలభ్యములు కలిగుట అను అర్థము నిఘంటువులో గలదు. ఈ పదమునకు సౌకర్యము కలుగుట, అదృష్టము లభించుట, కోరిక పూర్తి అగుట, రక్షణ లభించుట, మంచితనము, ఆనందము శాశ్వతముగా యుండుట, జీవిత వరములు లభించుట అను అర్థములు గలవు.

అల్లాహ్ ప్రీతి కొరకు సత్కార్యములు ఏ ఏ విధముగా లబ్ది పొందుచున్నారు. అల్లాహ్ ఏ ఏ విధముగా వారిని కరుణించుచున్నాడు. ఇదంతయు మానవుని ఆలోచనకు అందని విషయము. ఒక విశ్వాసి ఈ వరములను పొందుటకు మొదటి అడుగు తన నమాజులలో అత్యంత దైవభీతి పుట్టించుట అని అల్లాహ్ నిర్ణయించెను. ఈ విషయములను పొందుటకు ఆరాధించవలెననెను. నిరాడంబరత పలు ప్రాపంచికులు కూడ కొన్ని సార్లు చూపుదురు. కేవలము దుఃఖము చూపవలసి వచ్చినచో పలు ప్రాపంచికులు తమ ఇహలోక ప్రయోజనములు ప్రభావితమగు చోట్ల చిన్న చిన్న విషయములలో మానవుడు ఆశ్చర్య పడే విధముగా దుఃఖమును ప్రదర్శింతురు. వారు హీనాతి హీనులగుటకు కూడ సిద్ధమగుదురు. తాత్కాలికముగా భావాలను కూడ ప్రకటింతురు. కొన్ని పరిస్థితులను చూచి లేదా రొందరి స్థితిగతులను చూచి దయ కూడ కలుగును. విశాదకర స్థితిని చూచి వారు ఎంతో ప్రభావితులగుదురు. కాని ఇదంతయు తయ స్వార్థ ప్రయోజనాల కొరకు, ప్రపంచమునకు చూపుటకు లేదా తాత్కాలిక, తక్షణ భావములై యుండును. ఇదంతా అల్లాహ్ ప్రీతి కొరకు యుండదు. అల్లాహ్ ప్రీతిని పొందువాడు ఈ విషయములన్నిటి నుండి దూరముండును. ప్రాపంచికుల భావాల స్థితి గురించి లేదా బాహ్య, తాత్కాలిక, తక్షణ దుఃఖముము వ్యక్తపరచు వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"ఒక దుఃఖకర పద్యమును విని, బాధాకర సంఘటనను చూచి, దుఃఖపూరిత కథ విని ఎంతో తొందరగా రోధించే సన్యాసులను నేను స్వయముగా చూచినాను. ఇదే విధముగా మరికొందరిని కూడ చూచినాను. ఎట్లనగా కొన్ని మబ్బులు ఎంత వేగముగా వర్షించుననగా తన పెద్ద పెద్ద చినుకులతో రాత్రి ఆరు బయట నిద్రించే వారికి తమ దుప్పట్లను తడవకుండా లోపలికి తీసుకెళ్లే అవకాశము కూడ ఇవ్వవు. (అనగా వర్షము ఏ విధముగా ఒక్క సారిగా వర్షించునో అదే విధముగా ఒక్క సారిగా కన్నీళ్లు ప్రవహించును. మరల ఇట్లనిరి) కాని ఇటువంటి అధిక వ్యక్తులను నేను నా స్వీయ అనుభవములో ఎంతో మోసగాళ్లుగా, ప్రాపంచికుల కంటే ముందున్నట్లు నేను సాక్ష్యమిత్తును. వీరి దుఃఖము, భీతి, రోధనను చూచి ఒక సమావేశములో ఇటువంటి బాధ, దుఃఖమును వ్యక్తపరచుటకు అసహ్యము కలుగును".

కొన్ని దృశ్యములను చూచి కన్నీరు ప్రవహించుటలో సమయము పట్టని వారు కూడ కొందరుందురు. కాని ఇదొక తాత్కాలిక భావముండును. కాని స్వలాభములున్నప్పుడు ఈ స్థితి ఏర్పడదు. ఆ వ్యక్తిలో ఎన్నడు ఈ స్థితి ఏర్పడదు. ఒక స్థితిని ఒక సమయములో చూచినచో భావాలుండని, స్వార్థములుండని చోట ఈ భావము ఏర్పడదు. కాని స్వార్థములున్నప్పుడు దౌర్జన్యము కూడ చేయును, దయ కలుగనే కలుగదు, ఈ స్థితి కూడ ఏర్పడదు. అల్లాహ్‌కు అనిష్టమైన మరి కొన్ని దుష్టత్వములుండును. లేదా నమాజులు, ఆరాధనలు కేవలము దర్శనము కొరకుండును. అల్లాహ్ దయతో లబ్ది పొందుటకు ప్రయత్నించేవారికే ఇక్కడ అల్లాహ్ ఖచ్చితమైన సఫల వాగ్దానము చేసెను. ఇందుకు మొదటి నిబంధన నమాజులు, ఆరాధనలలో దైవభీతి కలుగుట. కేవలం

అల్లాహ్ కొరకే దైవభీతి కలుగుట. ఈ అంశమును ప్రస్తావించుచు, విశ్వాసి స్థితిని, మానవుని జన్మ వివిధ దశలతో పోల్చుచు ఉపదేశించిన దాని మొదటి భాగము అనగా ○الَّذِينَ هُمْ فِي صَلَاتِهِمْ خَاشِعُونَ ను నేను ప్రవేశపెట్టెదను. దీని వలన అల్లాహ్ కరుణామయ లక్షణముతో మానవుడు ముడిపడివుండనిదే, దానిని పొందుటకు కృషి చేయనంత వరకు లేదా తన ఆరాధనలను అల్లాహ్‌తో కలిసి యుండుటకు ఒక ప్రయత్నముగా భావించనంత వరకు సత్కార్యము సత్కార్యముగా నిలువదు, ఆరాధనలు కూడ శాశ్వత ఆరాధనలుగా మారవని తెలియును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "నమాజ్, దైవ స్మరణలో విశ్వాసికి లభించే దైవభీతి, భయము ఒక విశ్వాసికి మొదటి దశ ఆధ్యాత్మికత అగును. అనగా మృదుత్వము, రోధన, నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులత, వేడిమిని తనలో పుట్టించుకొనుట. ఒక భయకంపిత స్థితిని తనపై కల్పించుకొని వైభవోపేతుడైన అల్లాహ్ వైపు తన హృదయమును ఆకర్షింపజేయుట. ఇదే విషయమును ఈ సూక్తిలో వివరించబడెను. ○الَّذِينَ هُمْ فِي صَلَاتِهِمْ خَاشِعُونَ○قَدْ أَفْلَحَ الْمُؤْمِنُونَ అనగా నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. తన ప్రార్థన (కేవలము నమాజ్‌లోనే కాదు తన అన్ని రకాల దైవ స్మరణ) లో వినయ విధేయతలు తెలుపువారు. రోధన, నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులతతో తన పోషకుని స్మరణలో నిమగ్నమగుదురు". హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "నమాజ్‌లో దైవభీతి ఆధ్యాత్మిక వ్యక్తికి ఒక ఇంద్రియమని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిశీలించిన వారు అర్థము చేసుకొనుము. ఇంద్రియము వలె ఆధ్యాత్మికముగా సంపూర్ణ మానవుని సర్వ లక్షణములు, ఆదర్శములు ఇందులో దాగి యున్నవి". నేను చెప్పినట్లు మానవుని పుట్టుక దశలతో ఉదాహరించబడెను. ఇప్పుడు దాని ఉదాహరణ ప్రస్తావించబడెను. ఇంద్రియము గర్భ సంచి లోకి వెళ్లి బాబుగా పుట్టి, అనంరతం సంపూర్ణ మానవుడు సర్వ లక్షణములను పొందును. ఇదే విధముగా ఆధ్యాత్మిక భీతి దశలను అధిగమించుచు ఆధ్యాత్మికముగా మానవున్ని సంపూర్ణము చేయును. మరల వారిట్లనిరి. గర్భ సంచిలోకి ప్రవేశించనంత వరకు ఇంద్రియమునకు ప్రమాదముండును. అల్లాహ్ నియయము మేరకు పోషణ పొందే గర్భ సంచిలో ప్రవేశించేంత వరకు ఇంద్రియము వృధా అయ్యే అవకాశముండును. ఇదే విధముగా ఆరంభ స్థితి అనగా భీతి స్థితి దయామయుడైన అల్లాహ్‌తో బంధము ఏర్పడనంత వరకు ప్రమాదములో యుండును. ఏదేని కర్మాధారము లేనిదే అల్లాహ్ శుభము లభించినచో అది రహ్మానియ్యత్ (కరుణ) కోవకు చెందినదై యుండును. ఉదా॥ భూమ్యాకాశము మొ॥ వాటిని మానవుని కొరకు అల్లాహ్ సృష్టించెను. లేదా మానవున్ని సృష్టించెను. ఇదంతయు రహ్మానియ్యత్ లక్షణముతో సంభవించనది. కాని ఏదేని కర్మ, ఆరాధన, కృషి, వ్యాయామమునకు ఫలితముగా లభించినచో అది రహీమియ్యత్‌నకు చెందును. ఇదే దైవ పద్ధతి మానవజాతి కొరకు కొనసాగుచున్నది. మానవుడు నమాజ్‌లో భయ స్థితిని అవలంభించినప్పుడు రహీమియ్యత్ ప్రయోజనము పొందుటకు సిద్ధమగును. ఇంద్రియము, ఆధ్యాత్మిక ఉనికి మొదటి దశలో గల భయ స్థితిలో తేడా ఏమనగా ఇంద్రియము గర్భసంచి వైపు ఆకర్షితమగును, ఇది దయామయుడైన దేవుని వైపు ఆకర్షితమగును. గర్భసంచిని ఆకర్షించే ముందే ఇంద్రియము వృధా అయ్యే అవకాశమున్నట్లే ఈ ఆధ్యాత్మికత కూడ దయామయుడైన అల్లాహ్‌ను ఆకర్షించే, బంధమును పొందే కంటే ముందే నాశనమగు అవకాశమున్నది. కొన్ని దర్శన నిమిత్త ఆరాధనలు రహీమ్ దేవునితో బంధము ఏర్పడక ముందే నాశనమగును. బాహ్య రూపములో ఎప్పుడు fertilization (గర్భం) దాల్చునో, ఎప్పుడు బాలుడు సిద్ధమగునో, ఎప్పుడు బాలుడు జన్మించునో తెలియనట్లే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచ్చిన ఈ ఉదాహరణలో రహీమ్ దేవుని రహీమియ్యత్ ఎప్పుడు ఆమోదించి ఫలితము అందించునో అతనికి తెలియదు. కనుక వరుసగా ప్రయత్నించవలసిన అవసరమున్నది.

ఇంద్రియము గర్భసంచిలోకి ప్రవేశించి లోపములకు గురి అయ్యే అవకాశమున్నట్లే ఒక్కో సారి దైవభీతికి ఫలితము అందించినా సందేశహరులను స్వీకరించి వీడే వారి విధముగా కొన్ని సార్లు అనుమానములు పుట్టును, తనకు గర్వము కలుగును. అహంకారము, గర్వమే మరల ఆ సత్కార్యముల నుండి వారిని దూరము చేయును.

దైవ సందేశహురనితో సంబంధమున్నంత వరకు వారి సంబంధము అల్లాహ్‌తో కొనసాగును. ఆ బంధమును వీడగానే అవమాన, దుర్మార్గ బావిలో పడిపోవుదురు. కనుక ఎల్లప్పుడు అల్లాహ్ భయము దృష్టియందుండవలెను. తన అల్ప ప్రయత్నములు, ఒకట్రెండు దుఆల ఆమోదము లేదా పలు సత్యస్వప్నములపై గర్వపడకూడదు. ఒకట్రెండు దుఆల ఆమోదము లేదా పలు సత్యస్వప్నములు చూడడంతో మీరు సఫలమైనవారిలో పరిగణించబడుదురని అల్లాహ్ ఎక్కడ పేర్కొనలేదు. అల్లాహ్ సామీప్యము పొందే వారు, సఫలమగువారు తమ వినయ, విధేయతను అంతిమ స్థాయికి చేర్చినను, వృథా కార్యముల నుండి దూరముండినను, దైవమార్గములో ఖర్చు చేసినను, తమ శీలమును రక్షించుకొనినను, తమ ప్రతిజ్ఞలను పూర్తి చేసినను, తమ నమాజుల హక్కు చెల్లించినను, వాటిని రక్షించుకొన్నను ఓ అల్లాహ్! మమ్ములను తన అనుగ్రహముల తెరలో సురక్షితముగా నుంచుము లేనిచో మేము శూన్యమని అందురు. అల్లాహ్ అనుగ్రహముతోనే అతని రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు మానవుడు వరుసగా కృషి చేయును. ఆమోద స్థాయిని పొందును. రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు వరుసగా కృషి చేయవలెను. అప్పుడే అల్లాహ్ అనుగ్రహములు లభించును. అల్లాహ్ అనుగ్రహములతోనే మానవుడు ఆమోదించబడును. అంతము శ్రేష్టమగును.

నేను చెప్పినట్లు మన దృష్టి అంతము వైపుండవలెను. తద్వారా అల్లాహ్ అనుగ్రహముతో అతని రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు మన ప్రతి కర్మతో ఆ బాలుడు సంపూర్ణ స్థితిలో జన్మించవలెను. ఆరాధనలో ఎంత అభివృద్ధి చెందునో అంతే వినయములో కూడ అభివృద్ధి చెందవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనల అందము, భీతిని మనము ఊహించలేము. నేను కూడ అల్లాహ్ అనుగ్రహముతోనే స్వర్గములో ప్రవేశింతునని వారు కూడ అనిరి. కనుక మరొకని కర్మ మాత్రమే అతన్ని స్వర్గములో ఎలా తీసుకెళ్లును లేదా అల్లాహ్ అతనితో ఎలా రాజీ పడును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ నమ్మకము కలిగించెను, వారు ప్రపంచమును సవరించవలసి యుండెను. వారి కర్మ వలె మరెవ్వరి కర్మలుండలేవు. వారు తమ భీతిని ఎంత వరకు పెంచుదురనగా నవాఫిల్‌లో నా పాదములు ఉబ్బినవి అనే ఆలోచనే వుండదు. కనుక అల్లాహ్ అనుగ్రహమును ఆకర్షించుటకు వరుసగా వినయము, దైవ భీతిని దృష్టియందుంచుకోవలెను. ప్రతి విశ్వాసి తన నమాజును ఆరంభించు, ముగించుటలో స్పష్టమైన తేడా కనిపించవలెను. నమాజు ప్రారంభించే ముందు అతనిలో ఏదైనా గర్వము, అహంకారము యున్నచో నమాజు ముగించే సమయమున అతని హృదయము ఈ విషయముల నుండి దూరము కావలెను. ఇటులనే ఇతర ఆరాధనలు గలవు. ప్రతి ఆరాధన ముగింపు అతని గర్వమును అంతము చేసి, విధేయతను అవలంభించుటకు కారణము కావలెను. తమ దైనందిన కార్యములలో ఒకరు మరొకరితో చేసే వ్యవహారము అల్లాహ్ ప్రీతిని పొందుటకు హృదయములో విధేయ స్థితిని తీసుకొని యుండవలెను. కనుక ఆరాధనలు వలన మనము విధేయత వైపు పయణించవలెను. తద్వారా అల్లాహ్ రహీమియ్యత్ అతనికి ఎల్లప్పుడు తాజా, ఆరోగ్యకర ఫలమివ్వవలెను. ప్రతి రోజు మన బలహీనతలను సూచించుచు అల్లాహ్ అనుగ్రహమును పెంచుచుండవలెను. అల్లాహ్ మనందరిని సదా పశ్చత్తాపము చేయువారిగా చేయుగాక! మన ప్రతి సత్కార్యము అల్లాహ్ దృష్టిలో సత్కార్యమై, అల్లాహ్ సంతృప్తిని పొందుటకు కారణము కావలెను. అల్లాహ్ దృష్టిలో సఫలమగువారిలో మనలోని ప్రతి ఒక్కరు చేరుగాక! *(ఆమీన్)*

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యిద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**